ANANTAPURBADI.BLOGSPOT.COM

# గణితం

## 10th Class (T.M) Reading Material

## రేఖాగణిత పితామహుడు యూక్లిడ్




Prepared By

**AVULA HARIKRISHNA YADAV**

**M.Sc., B.Ed.**

# 10. క్షేత్రమితి

**క్షేత్రమితి** :- జ్యామితి పటాల వైశాల్యాలను , ఘనపరిమాణాలను గణించే గణిత విభాగమును " క్షేత్రమితి" అంటారు.

**పట్టకము** :- ప్రక్కతలాలు సమాంతర చతుర్భుజాలుగా వుండి భూమి, పై భాగము సమాంతర తలాలుగా వున్న ఆకారాన్ని " పట్టకము " అంటారు.

ఉదా :- ఘనము , దీర్ఘఘనము

పట్టకాల రకాలు




Rectangular Prism




Triangular Prism




Pentagonal Prism




Hexagonal Prism

**క్రమపట్టకము** :- భూమి , పై భాగాలు సమాంతర తలాలై సమాన కొలతలు గల పట్టకాన్ని క్రమపట్టకము అంటారు. క్రమపట్టకం యొక్క పేరు దాని భూమి పై ఆధారపడి వుంటుంది.



Right Rectangular Prism

- క్రమపట్టకం యొక్క ప్రక్కతలాల సంఖ్య = పట్టక భూమి భుజాల సంఖ్య
- క్రమపట్టకం యొక్క సంపూర్ణతలాల సంఖ్య = ప్రక్క తలాల సంఖ్య + 2
- క్రమపట్టకం యొక్క అంచుల సంఖ్య = పట్టక భూమి భుజాల సంఖ్య X 3
- పట్టకం అంచుల పొడవుల మొత్తం = భుజాల సంఖ్య X ఎత్తు + భూమి చుట్టుకొలతకు రెట్టింపు
- పట్టకం యొక్క ప్రక్కత వైశాల్యము = భూపరిది X ఎత్తు

- పట్టకం సంపూర్ణతల వైశాల్యము = పట్టక ప్రక్కతల వైశాల్యము + 2 X భూ వైశాల్యము

***దీర్ఘ ఘనము*** :- 6 దీర్ఘచతురస్రాకార సమతలాలతో బంధించ్బడి వుండే ఘనాకారాన్ని దీర్ఘ ఘనము అంటారు. Ex : - అగ్గి పెట్టె , పుస్తకము , ఇటుక




దీర్ఘ ఘనానికి 6 తలాలు , 12 అంచులు , 8 శీర్షాలు వుంటాయి.

***సంపూర్ణ తలాలు*** :- ABCD , EFGH , EFBA , HGCD , EHDA , BFGC

***ప్రక్క తలాలు*** :- EFBA , HGCD , EHDA , BFGC (పై తలము మరియు క్రింది తలము వదిలి వేయబడ్డాయి)

***అంచులు*** :- AB , CD, EF, GH, AE, DH, BF, CG, AD, EH, FG, BC

***శీర్షాలు*** :- A , B , C , D , E , F , G , H

దీర్ఘ ఘనము యొక్క పొడవు $l$ , వెడెల్పు b , ఎత్తు h అయిన

- దీర్ఘ ఘనము యొక్క సంపూర్ణతల వైశాల్యము = $2\,(lb + bh + lh)$
- దీర్ఘ ఘనము యొక్క ప్రక్కతల వైశాల్యము = $2h(l + b)$
- దీర్ఘ ఘనము యొక్క కర్ణము = $\sqrt{l^2 + b^2 + h^2}$

***ఘనము*** :- ఒక దీర్ఘ ఘనములో పొడవు,వెడెల్పు మరియు ఎత్తులు సమానమయిన దానిని ఘనము అంటారు. Ex :- ఐస్ ముక్క . పాచిక




ఘనానికి కూడా దీర్ఘ ఘనానికి వున్న అవే 6 తలాలు, 12 అంచులు , 8 శీర్షాలు వుంటాయి.

ఘనం యొక్క అంచు పొడవు $l$ అయిన

- ఘనం యొక్క సంపూర్ణతల వైశాల్యము = $6l^2$
- ఘనం యొక్క ప్రక్కతల వైశాల్యము = $4l^2$
- ఘనం యొక్క కర్ణము = $\sqrt{3}\, l$

***పిరమిడ్*** :- భూమి ఒక చివర బహుభుజిని మరియొక చివర శీర్షముగాను, ప్రక్కతలాలు త్రిభుజాలుగా వున్న ఘన వస్తువును పిరమిడ్ అంటారు.




***క్రమ పిరమిడ్*** :- భూమి క్రమ బహుభుజియై శీర్షము నుండి భూమికి గీయబడిన లంబపాదము బహుభుజి కేంద్రంతో ఏకీభవిస్తే ఆ పిరమిడ్ ను క్రమపిరమిడ్ అంటారు.




పిరమిడ్ శీర్షము , ఎత్తు :- త్రిభుజాలు కలియు బిందువును పిరమిడ్ శీర్షము అనీ, శీర్షము నుండి భూమికి గీయబడిన లంబమును పిరమిడ్ ఎత్తు అని అంటారు.

- క్రమపిరమిడ్ యొక్క ప్రక్కతల వైశాల్యము = $\frac{1}{2}$ X భూ పరిధి $X$ ఏటవాలు ఎత్తు
- క్రమపిరమిడ్ యొక్క సంపూర్ణతల వైశాల్యము = ఉపరితల వైశాల్యము + భూ వైశాల్యము

***స్థూపము*** :- ఒక క్రమ పట్టకము భూములు వృత్తాకారంగా వున్న దానిని స్థూపము అంటారు.







***స్థూపం యొక్క అక్షము*** :- రెండు వృత్తాకార భూముల కేంద్రములను కలుపు రేఖాఖండము. ఇది ఈ భూములకు లంబము.

స్థూపం యొక్క వ్యాసార్థము r మరియు ఎత్తు h అయిన

- స్థూపం యొక్క ప్రక్కతల వైశాల్యము = $2\pi rh$
- స్థూపం యొక్క సంపూర్ణతల వైశాల్యము = $2\pi r(h+r)$

***శంఖువు*** :- ఒక జ్యామితీయ వస్తువు. దీని అడుగు భాగము ఒక వృత్తం. దీనికి పైభాగాన శీర్షం వుండును







*AVULA HARIKRISHNA YADAV M.Sc., B.Ed. Ph: 9491981366 , 8297474730*

- శంఖువుకు ఒక సమతలం వుండును. ఇది వృత్తాకారంగా వుండును.
- శంఖువుకు ఒక మూల వుండును. ఇది భూమికి దూరంలో వుంటుంది.
- శంఖువు శీర్షము , వృత్తకేంద్రమును కలుపు రేఖను శంఖువు అక్షము అంటారు.
- పై చిత్రాలలో S మరియు l లను శంఖువు యొక్క ఏటవాలు ఎత్తు అంటారు.

శంఖువ ఏటవాలు ఎత్తు $l$ , భూవ్యాసార్థం r నిలువు ఎత్తు h అయిన

1. $l^2 = h^2 + r^2$
2. శంఖువు యొక్క ప్రక్కతల వైశాల్యము = $\pi r l$
3. శంఖువు యొక్క సంపూర్ణతల వైశాల్యము = $\pi r\,(l + r)$

***గోళము*** :- ఒక జ్యామితీయ వస్తువు అంతరాళంలో ఒక స్థిర బిందువు నుండి సమాన దూరంలో చలించు బిందు సముదాయం.




- గోళంపై కల ప్రతిబిందువు ఒక స్థిరబిందువు నుండి సమానదూరంలో వుండే ఒక బిందువు. అట్టి స్థిరబిందువును గోళకేంద్రం అంటారు.
- కేంద్రం నుండి గోళంపై కల బిందువుకు గల దూరాన్ని గోళవాసార్థం అంటారు. దీనిని r చే సూచిస్తారు.
- గోళకేంద్రం గుండా పోవు రేఖాఖమ్డాన్ని గోళవ్యాసము అంటారు. దీని చివరి బిందువులు గోళంపై వుంటాయి. దీనిని d చే సూచిస్తారు. d = 2r
- గోళం యొక్క ఉపరితల వైశాల్యం = $4\pi r^2$
- గోళం యొక్క సంపూర్ణతల వైశాల్యం = $4\pi r^2$

***అర్ధ గోళం*** :- గోళ కేంద్రంగుండా పోవు సమతలం గోళాన్ని చేసిన రెండు సమభాగాలలో ఒకటి.



అర్ధగోళం యొక్క ఉపరితల వైశాల్యము = $2\pi r^2$

అర్ధగోళం యొక్క సంపూర్ణతల వైశాల్యము = $3\pi r^2$

**ఘనపరిమాణము** :- ప్రతీ వస్తువు కొంత అన్తరాళాన్ని ఆక్రమిస్తుంది. ఆ వస్తువు ఆక్రమించే అంతరాళ పరిమాణమును ఘనపరిమాణము అంటారు.

- క్రమపట్టకం యొక్క ఘనపరిమాణము = భూవైశాల్యము X ఎత్తు
- దీర్ఘ ఘనము యొక్క ఘనపరిమాణము = $lbh$
- ఘనం యొక్క ఘనపరిమాణము = $l^3$
- పిరమిడ్ యొక్క ఘనపరిమాణము = $\frac{1}{3}\ X$ భూవైశాల్యము $X$ ఎత్తు
- స్థూపం యొక్క ఘనపరిమాణము = $\pi r^2 h$
- శంఖువు యొక్క ఘనపరిమాణము = $\frac{1}{3}\ \pi r^2 h$
- గోళం యొక్క ఘనపరిమాణము = $\frac{4}{3}\ \pi\, r^3$
- అర్ధగోళం యొక్క ఘనపరిమాణము = $\frac{2}{3}\ \pi r^3$

ఘనపరిమాణ ప్రమాణాలు ఘనపు యూనిట్లు

వైసాల్యానికి ప్రమాణాలు చదరపు యూనిట్లు

## సాదారణ ప్రమాణాలు

### పొడవు

| | |
|---|---|
| 10 మిల్లీ మీటర్లు | = 1 సెంటీమీటర్ |
| 2.54 సెంటీమీటర్స్ | = 1 ఇంచ్ ( అంగుళం ) |
| 12 అంగుళాలు | = 1 అడుగు |
| 3 అడుగు లు | = 1 యార్డ్ ( గజము ) |
| 6 అడుగులు | = 1 పాదమ్ |
| 900 పాదమ్స్ | = 1 మైలు |
| 1 మైలు | = 8 ఫర్లాంగ్స్ |
| 1 మైలు | = 1.64592 కి.మీ. |
| 1 నాటికన్ మైల్ | = 1.852 కి.మీ. |
| 1 ఎకరం | = 4000 చ.మీ. |
| 2.5 ఎకరాలు | = 1 హెక్టారు = 10000 చ.మీ. |

### ద్రవ్యరాశి

| | |
|---|---|
| 1 క్వింటాల్ | = 100 కి.గ్రా. |
| 1 కిలో గ్రాము | = 2.204 ఫౌండ్ |
| 1 గాలన్ | = 4.54609 లీటర్ |
| 16 ఔన్సులు | = 1 ఫౌండ్ |
| 14 ఫౌండ్లు | = 1 స్టోన్ |
| 28 ఫౌండ్లు | = 1 క్వార్టర్ |

### ఘనపరిమాణము

| | |
|---|---|
| 20 ఔన్సులు | = 1 పింట్ |
| 2 పింట్లు | = 1 క్వార్ట్ |
| 4 క్వార్ట్స్ | = 1 గాలన్ |